సి.సి.పి.ఎస్. మద్దతుదారుల కేంద్రం నుండి

# Process Safety Beacon

http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx

**Messages for Manufacturing Personnel**

**Sponsored by CCPS Supporters**

## కట్టుబడి స్థంభాలకు అగ్ని నిరోధక పూత

మే 2010







ఏప్రిల్ 2010 బికాన్‌లో పైపులను అగ్నిప్రమాదాల నుండి రక్షించడం ఎలా అనేది తెలుసుకున్నాము, ముఖ్యంగా పొడవైన బోల్టుల గల ఫ్లాంజ్ వాల్వుల గు రించి తెలుసుకున్నాము. (ఫైర్ ప్రూఫ్) అగ్ని నిరోధకమైన పూత - అనగా అగ్ని నిరోధక పదార్థాన్ని కట్టుబడి ఉపరితలానికి పూతగా పూయడం వల్ల ఉష్ణం వల్ల ఇనుము వేడి ఎక్కకుండా ఉంటాయి. దీని ముఖ్య ఉద్దేశ్యము ఏమిటంటే, ఈ అగ్ని నిరోధక పూత వలన అగ్ని నుండి ఇనుము తట్టుకొనే సామర్థ్యాన్ని కలిగి, అగ్ని తాకిడి తగ్గే వరకూ లేదా అది ఆర్పే వరకూ కావలసిన చల్లదనాన్ని ఈ పూత కల్పిస్తుంది. యంత్ర భాగాలకు పూతగా పూయడం వల్ల ఉష్ణం వల్ల యంత్ర పరికరాలు వేడి ఎక్కకుండా ఉంటాయి మరియు అగ్నికి లేదా ఉష్ణానికి యంత్రాలు తొందరగా వేడి ఎక్కవు. అగ్నినిరోధక రక్షణ పూత లేని పక్షంలో అగ్నికి దగ్గరగా వచ్చిన ఇనుముతో చేయబడిన యంత్రభాగాలు వంగిపోవడాన్ని పైనున్న చిత్రంలో చూడవచ్చు. అలాగే కుడివైపు ఉన్న చిత్రంలో పైపులు ఉష్ణాన్ని గ్రహించి విరిగిపోవడం, విరిపడిపోవడాన్ని గమనించండి. ఇదంతా నిమిషాలలో జరిగిపోతుంది. ఈ పైపులు ఉష్ణానికి / లేదా అగ్నివేడిమికి వంగి విరిగిపోవడం వల్ల పాత్రల నుండి జ్వలనశీల రసాయనాలను వాతావరణంలోనికి విడుదల చేసి, మరింత పెద్ద అగ్నిప్రమాదాలకు దారితీయగలవు.



**మరికొన్ని ఉదాహరణలు అగ్ని నిరోధక పూతను స్టీలు పైపులపై పాడయిపోవడం వల్ల దెబ్బతిన్న బ్రిడ్జి నిర్మాణాన్ని గమనించండి**

## మీరు ఏమి చేయాలంటే?

- కర్మాగారములో మీ పనికి ఉపక్రమించే ముందే కట్టుబడి స్థంభాలపై ఉన్న అగ్ని నిరోధక పూత సరిగా పైపులపై ఉన్నదిలేనిది, ఇతర యంత్ర పరికరాలు, బిల్డింగ్‌లు, బహిరంగ ప్రదేశంలో గల కట్టుబడి నిర్మాణాలపై పూత సరిగ్గా ఉన్నది లేనిది సరిచూచుకోండి!
- క్రమం తప్పకుండా అగ్నినిరోధక పూత సరిగా ఉన్నది లేనిది పరిక్షించండి.
- మీరు గమనించిన లోపాలను వెంటనే రిపేరు చేయించండి
- మీరు ఏదైనా మరమత్తు చేస్తున్నప్పుడు, అగ్నినిరోధక తొడుగును తొలగించినా, మరమత్తు జరిగిన తరువాత మరల వాటిని తిరిగి అమర్చండి.
- మీ పనిలో ఏదైనా మీ వల్ల అగ్నినిరోధక పూత కలిగిన పరికరం దెబ్బతింటే వెంటనే వాటికి సంబంధించిన అధికారులకు తెలియబరిచి, సరిచేయించండి.
- దెబ్బతిన్న అగ్నిమాపక తొడుగుల ద్వారా నీరు ప్రవేశించి యంత్రపరికరాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది - యంత్రపరికరాలు తుప్పు పట్టి యంత్రాలను పాడుచేసే ప్రమాదము ఉంది.

**కట్టుబడి స్థంభాలపై అగ్ని నిరోధక పూత చర్యలను తీసుకొనండి - అది మిమ్మల్ని కాపాడుతుంది**

AIChE © 2010. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Afrikaans, Arabic, Chinese, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Hungarian, Indonesian, Italian, Japanese, Korean, Malay, Marathi, Norwegian, Persian, Polish, Portuguese, Russian, Spanish, Swedish, Tamil, Thai, Telugu, Turkish, Urdu, and Vietnamese.